నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

మంగళవారం 3 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 3, 2023 | MAHABUBABAD | పేజీలు : 12 PAGES

## శాంతియుత మార్గం సదా అనుసరణీయం

- అహింసా మార్గంలోనే గాంధీజీ దేశానికి స్వాతంత్య్రం తెచ్చారు
- బాపూజీ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు
- సీఎం వల్లే రాష్ట్రంలో గ్రామ స్వారాజ్యం కల సాకారం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- జాతిపిత అడుగు జాడల్లో నడుద్దాం
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులు

2



పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ దాస్యం, ఎంపీ దయాకర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్‌బాషా



జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులో గిరిజన భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సత్యవతి, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జడ్పీచైర్‌పర్సన్ బిందు, కలెక్టర్ శశాంక

# మోదీవి మోసపూరిత వాగ్దానాలు

### గిరిజనుల ఓట్ల కోసం నాటకాలు

8లో

- చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా ఇవ్వాలి
- 10 ఏండ్లు మా బిడ్డలను మోసం చేశారు..
- ప్రధానిమంత్రిపై రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ ఫైర్
- తెలంగాణ మేధావులు తిప్పికొట్టాలి...
- అన్నివర్గాల అభ్యున్నతే బీఆర్‌ఎస్ లక్ష్యం
- స్వరాష్ట్రంలో కులవృత్తులకు చేయూత
- బీసీబంధు పథకం దేశంలో ఎక్కడా లేదు..
- కొత్తగూడ, గంగారం బీసీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనానికి శంకుస్థాపన
- గాంధీ మహాత్ముడికి నివాళి

*10 ఏండ్ల క్రితమే విభజన హామీలో ఉన్న గిరిజన యూనివర్సిటీని తొక్కిపట్టి గిరిజన బిడ్డలకు తీరని అన్యాయం చేసి, ఇప్పుడు గిరిజనుల ఓట్ల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోసపూరిత ప్రకటనలతో నాటకాలాడుతున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, బంజారా భవన్‌కు శంకుస్థాపన చేశారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జింక విగ్రహాన్ని ఆవిష్కరించారు. కొత్తగూడ, గంగారం మండలాల బీసీ లబ్ధిదారులు 33 మందికి చెక్కులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. 10 ఏండ్ల క్రితమే 2014 విభజన హామీ చట్టం ప్రకారం అప్పుడే గిరిజన యూనివర్సిటీ ఇచ్చి ఉంటే మా బిడ్డలు బాగుపడేవారు కాదా అని మంత్రి ప్రధాని మోదీని నిలదీశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాంధీజీ గొప్ప దార్శనికుడని, స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసామార్గాన్ని ఎంచుకుని ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు.*

*- మహబూబాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)*



గాంధీపార్కులో గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి సత్యవతి, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్



డోర్నకల్: తొడేళ్లగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం

- ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే..
- ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మొద్దు.. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

8వ పేజీలో..

### ఒక్కో సిలిండర్‌పై రూ.203.50 వడ్డన

- ప్రతి నెలా పెరుగుతున్న 19 కిలోల గ్యాస్ ధర
- టీ నుంచి మొదలుకొని భోజన హోటళ్ల వరకు తీవ్ర ప్రభావం
- కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న ప్రజలు
- జిల్లాలో ప్రతి నెలా 3,687 కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా
- వినియోగదారులపై నెలకు రూ.7.50 లక్షల భారం

2లో

# చిరు వ్యాపారులపై కమర్షియల్ బండ

దేశంలో డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరల పెంపు పరిపాటిగా మారింది. తాజాగా, 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఏకంగా రూ.203.50లకు పెంచడంతో చిరువ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. టీ కొట్టు మొదలుకొని భోజన హోటళ్ల వరకు ఈ ధరల పెరుగుదల ప్రభావం పడడంతో చిరువ్యాపారులు తమ వ్యాపారాలను మూసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. గత నెల 30వ తేదీ వరకు 19 కిలోల కమర్షియల్ గ్యాస్ ధర రూ.1,788.50 ఉండగా, ఈ నెల ఒకటి నుంచి ఏకంగా రూ.1992కు చేరింది. దీంతో చిన్న వ్యాపారులు ధరలు పెంచలేక, షాపులు నడపలేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో 13 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 1,229 కమర్షియల్ గ్యాస్ కనెక్షన్లు ఉండగా, వీరికి ప్రతినెలా 3,687 సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. ఈ లెక్కన ఒక్కో సిలిండర్‌కు రూ.203.50 చొప్పున పెరగడంతో నెలకు రూ.7.50 లక్షలు వినియోగదారులపై భారం పడుతున్నది. ఆ ప్రభావం సామాన్యులపై పడుతున్నది.

*- మహబూబాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)*

